# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

<u>పత్రికా ప్రకటన.</u> తేదీ.<u>17.12.2025.</u>

- **సైబర్ సురక్షా కార్యక్రమంలో భాగంగా విశృతంగా అవగాహనా కార్యక్రమాలు**
- **విధ్యుత్ ఉధ్యోగులకు అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ డి.సి.పి. శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్.గారు**
- **డిజిటల్ అరెస్ట్ అనేది లేనేలేదు, ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండండి**.

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ మొదలైన నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలలో మరో ముందడుగు వేస్తూ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకు వచ్చే విధంగా సైబర్ సురక్షా అనే సరికొత్త కార్యక్రమానికి ప్రారంభించిన సంగతి విధితమే...

ఈ నేపథ్యంలో ఈ రోజు సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో సైబర్ సురక్షా కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ డి.సి.పి. శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్.గారు ఇతర అదికారులతో కలిసి సూర్యారావు పేట పోలీసు స్టేషన్ పరిదిలోని ఎస్.ఈ. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ లో పని చేయు విధ్యుత్ ఉధ్యోగులకు డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలు మరియు ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డి.సి.పి. శ్రీమతి కృష్ణ ప్రసన్న ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ....... పోలీస్ కమీషనరేట్ నందు వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఒక చైతన్యం తీసుకువచ్చి సురక్ష అనే పేరుతో నగరంలో సుమారు 10 వేల వరకు సి.సి.కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయి, పోలీసు పరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా. నేరగాళ్లు కొత్త కొత్త ఎత్తులు వేస్తున్నారు, నేడు సైబర్ క్రైం పెను సవాల్ గా మారింది. దీనిపై ఉక్కుపాదం

మోపాల్సిన అవసరం ఉంది, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితేనే. అటువంటి క్రైం ను నిరోధించే అవకాశం ఉంటుంది.

డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. చట్టంలో డిజిటల్ అరెస్ట్ లేనే లేదని, వీడియో కాల్ చేసి మీరు, లేదా మీ కుటుంబ సభ్యులను అరెస్టు చేస్తున్నట్టు బెదిరించినప్పుడు భయపడవద్దన్నారు. సీబీఐ, పోలీసు, కస్టమ్, ఈడీలు వీడియో కాల్లో అరెస్టు చేయరని పేర్కొన్నారు. బాధితులు వెంటనే సంప్రదిస్తే ఇటువంటి మోసాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ నగదు బదిలీ చేస్తే.. 24గంటల్లోపు సమీప పోలీసులకు కానీ, సైబర్ సెల్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. డిజిటల్ అరెస్టుపై మీ కుటుంబ సభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారిని అప్రమత్తం చేయాలని కోరారు. సైబర్ నెరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

డిజిటల్ అరెస్టుల బారిన పడకుండా ముందుగా తెలుసుకునే విధంగా మరియు ఏ విధంగా రిపోర్ట్ చేయాలి అనే విషయంపై పోలీసు కమిషనర్ గారు https://www.ntrpolice.in/ అనే ఒక ప్రత్యేకమైన CYBERCRIME AWARENESS AND PREVENTION PORTAL వెబ్ సైట్ ను గురించి అవగాహన కల్పించి డిజిటల్ అరెస్ట్ మరియు సైబర్ నేరాల పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

ఆన్లైన్ లో వచ్చే పెట్టుబడుల మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, ఫేస్ బుక్, టెలిగ్రామ్, వాట్సాప్ ఇంస్టా మొదలైన సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లలో పెట్టుబడుల గురించి వచ్చిన ప్రకటనలను చూసి మోసపోవద్దని, సరైన డీ మ్యాట్ అకౌంట్ లేకుండా పెట్టుబడులు పెట్టకూడదని తెలియజేస్తూ సదరు బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీను గారు, శ్రీ శివాజీ గారు, ఎస్.ఐ.లు మరియు సుమారు 120 మంది విధ్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

* * *